ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 05TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 363 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 05 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 363 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అమిత్ షా పర్యటనలో ఘర్షణ

- సీరియస్‌గా తీసుకున్న ఇసి
- డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్

న్యూఢిల్లీ,ఏప్రిల్4 పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల

2వ పేజిలో..

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్4 (అక్షరం న్యూస్)బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి మిగతా 2వ పేజిలో..



## ప్రధాని కలలు కంటున్నారు, రెండు చోట్లా గెలుపు మాదే

- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

పుదుచ్చేరి: తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే (మీుశ్రీశ్రీఅస్ఘితీయబఅ ఖష్ట్రుతీస్త్రవ) అన్నారు. ఎన్నికల్లో తమ విజయావకాశాలు చాలా బాగున్నాయని చెప్పారు. శనివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రజలు డీఎంకే, కాంగ్రెస్‌తో ఉన్నారని, బీజేపీతో కాదని అన్నారు. 'కాంగ్రెస్, డీఎంకే కూటమి పాండిచ్చేరిలో గెలుపు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్‌దే ఎప్పుడూ విజయం. మా రికార్డు చాలా బాగుంది. ప్రధానమంత్రి కలలు కంటున్నారు. మేము మాత్రం కలగనడం లేదు. ప్రజలు మాతో ఉన్నారు, ప్రధాని మోదీతో కాదు. ఎన్నికల్లో మాకు విజయావకాశాలు పుష్కలంగా ఉన్నాయి' అని ఖర్గే చెప్పారు. దీనికి ముందు

మిగతా 2వ పేజిలో..



## పాక్‌లో చర్చలకు వెళ్లబోమని మేమెప్పుడూ చెప్పలేదు: ఇరాన్ మంత్రి

2

## భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

### కుట్రదారులు నలుగురి అరెస్ట్

న్యూఢిల్లీ,ఏప్రిల్4 (అక్షరం న్యూస్) దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాఎ÷-లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా

మిగతా 2వ పేజిలో..

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

- రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం
- తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

2



## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

- అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్4 (అక్షరం న్యూస్) వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూటర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తున్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని,

మిగతా 2వ పేజిలో..

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

తిరువనంతపురం,ఏప్రిల్4 (అక్షరం న్యూస్) జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు

మిగతా 2వ పేజిలో..



## బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

➤ మొదటి పేజీ తరువాయి

అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయను న్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

➤ మొదటి పేజీ తరువాయి

కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ–ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్–యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ప్రధాని కలలు కంటున్నారు, రెండు చోట్లా గెలుపు మాదే

➤ మొదటి పేజీ తరువాయి

ఆయన పాండిచ్చేరిలో జరిగిన ప్రచార సభలో పాల్గొన్నారు.

### పుదుచ్చేరిని లూటీ చేసిన కూటమి ప్రభుత్వం

పుదుచ్చేరిలోని అధికార ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ), భాగస్వామ్య పార్టీ బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేసిందని ఖర్గే ఆరోపించారు. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పుదుచ్చేరికి పూర్తి స్థాయ్ని హోదా ఇవ్వాలి. ఎందుకంటే ప్రభుత్వ ప్రక్రియలో లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకుంటున్నారు. పుదుచ్చేరిలో 30 శాతం కమిషన్ వ్యవహారం నడుస్తోంది. ఎన్ఆర్, బీజేపీ కలిసి పుదుచ్చేరిని లూటీ చేస్తున్నారు. అన్నిచోట్లా అవీనీతి జరుగుతోంది. అవినీతి అస్సలు లేదని మోదీ చెబుతున్నారే కానీ ప్రతీదీ లూటీ చేసి అదానీకి కట్టబెడుతున్నారు' అని ఖర్గే విమర్శించారు. పుదుచ్చేరిలో ఎన్ఆర్ బీజేపీ ప్రభుత్వం 450 లిక్కర్ షాపులు తెరవడాన్ని, డ్రగ్స్ కేసులు పెరగడాన్ని ఆయన ప్రశ్నించారు.

### గత ఎన్నికల్లో..

పుదుచ్చేరిలో జరిగిన 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎన్ఆర్‌సీ 10 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. డీఎంకే 6 సీట్లు గెలుచుకుంది. బీజేపీ, కాంగ్రెస్ చెరో 6 సీట్లు దక్కించుకున్నాయి. 84.8 శాతం పోలింగ్ జరిగింది. దీనికి ముందు 2016 ఎన్నికల్లో కాంగ్రెస్ 15 సీట్లతో మెజారిటీ సాధించగా, ఏఐఎన్ఆర్‌సీ 8 సీట్లు, అన్నాడీఎంకే 4 సీట్లు, డీఎంకే 2 సీట్లు గెలుచుకున్నాయి. 83.6 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, 2026 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. పుదుచ్చేరి ప్రస్తుతం అసెంబ్లీ గడువు జూన్ 15వ తేదీతో ముగియనుంది.

## 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

### అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు

అమరావతి,ఏప్రిల్4 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

# భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

➤ మొదటి పేజీ తరువాయి

పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ప÷–లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ప÷–లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

## పాక్‌లో చర్చలకు వెళ్లబోమని మేమెప్పుడూ చెప్పలేదు: ఇరాన్ మంత్రి

న్యూఢిల్లీ,ఏప్రిల్4 యుద్ధం ముగింపు దిశగా ఇస్లామాబాద్‌లో జరుగుతున్న చర్చలను తాము ఎప్పుడూ వ్యతిరేకించలేదని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తాజాగా అన్నారు. పాక్ నేతృత్వంలో చర్చలకు ఆటంకాలు ఎదురవుతున్నాయన్న మీడియా వార్తల నేపథ్యంలో ఇరాన్ మంత్రి ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్ అభిప్రాయంపై అమెరికా మీడియాలో తప్పుడు కథనాలు వచ్చాయని చెప్పారు. పాక్ తీసుకుంటున్న చర్యలకు తాము కృతజ్ఞతతో ఉన్నామని చెప్పారు. ఇస్లామాబాద్‌లో చర్చలకు హాజరు కాబోమని తాము ఎప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. యుద్ధం ముగింపు కోసం యూఎస్ తమపై బలవంతంగా రుద్దుతున్న షరతులపైనే తాము స్పందిస్తున్నామని చెప్పారు.

గల్ఫ్‌లో యుద్ధం ముగింపు కోసం పాక్ చొరవతో సాగుతున్న చర్చలు నెమ్మదించాయంటూ ఇటీవల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ చర్చల్లో ఇరాన్ పాలుపంచుకోకపోవడంతో పురోగతి కొరవడిందని అమెరికన్, పాక్ మీడియాల్లో కథనాలు వచ్చాయి. అయితే, ఈ వార్తలను పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి తోసిపుచ్చారు. అవన్నీ కల్పిత కథనాలేనని స్పష్టం చేశారు. ఇక శుక్రవారం పాక్ విదేశాంగ శాఖ ఇషాక్ దార్ మంత్రి సౌదీ విదేశాంగ శాఖ మంత్రి ప్రిన్స్ ఫైజల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్‌తో మాట్లాడారు. యుద్ధం ముగింపు కోసం పాక్, చైనా ప్రతిపాదించిన ఐదు పాయింట్ల ప్రణాళికపై చర్చించారు. ఆరు వారాల నుంచి సాగుతున్న యుద్ధం కారణంగా గల్ఫ్‌లో చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావాలు తప్పవన్న భయాందోళనలు నెలకొన్నాయి.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

### రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం

### తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

హైదరాబాద్,ఏప్రిల్4 ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

➤ మొదటి పేజీ తరువాయి

ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటున్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# అమిత్ షా పర్యటనలో ఘర్షణ

➤ మొదటి పేజీ తరువాయి

2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

## హింసను ప్రోత్సహిస్తే సహించేది లేదు

### బాల్క సుమన్‌కు మంత్రి వివేక్ హెచ్చరిక

మంచిర్యాల,ఏప్రిల్4: ఖబడ్దార్ బాల్క సుమన్.. చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదని మంత్రి వివేక్ వెంకటస్వామి హెచ్చరించారు. హింసను ప్రోత్సాహించే ఎవరిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం (ఏప్రిల్ 4) జరిగిన క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై మంత్రి వివేక్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గంలో ఈ సారి ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికే అందుకు నిదర్శమని పేర్కొన్నారు. మొదటి నుంచి ఎన్నికలు సజావుగా సాగేందుకు మేం సహకరించామని.. కానీ బాల్క సుమన్, బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే బాల్క సుమన్, బీఆర్ఎస్ శ్రేణులు మా కాన్వాయ్?పై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న చరిత్ర బాల్క సుమన్‌దని విమర్శించారు. బాల్క సుమన్ మాదిరిగా బెదిరింపు, రౌడీ రాజకీయాలు మేం ఎప్పుడు చేయలేదు.. భవిష్యత్‌లో కూడా చేయబోమని పేర్కొన్నారు. అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదన్నారు. గత ఎన్నికల్లో సుమన్ తమను బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని.. మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఈసారి కూడా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని.. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్?గా ఎన్నికైన వారికి హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.

## బైక్ ప్రమాదంలో ఇద్దరి మృతి

### కుటుంబాల్లో తీరని విషాదం

జగిత్యాల,ఏప్రిల్4 ఒక్కగానొక్క కొడుకులు అల్లారు ముద్దుగా పెంచారు. బైక్ కావాలంటే కొనిచ్చారు. కానీ ఆ బైకే వారి ప్రాణాలు తీస్తుందని ఆ తల్లిదండ్రులు ఊహించలేదు. జగిత్యాల జిల్లాలో జరిగిన బైక్ ప్రమాదంలో ఇద్దరు చనిపోవడం తీవ్ర విషాదం మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల శివారులో జరిగింది ఈ ప్రమాదం. రోడ్డుపై ఆగి ఉన్న లారీని బైక్ వెనుక నుంచి ఢీకొటడంతో ఆదిత్య అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. మరో యువకుడు విగ్నేష్ తీవ్రంగా గాయపడ్డాడు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యలోనే మృతి చెందాడు.పెగడపల్లి నుండి కోరుట్ల సమీపంలో ఫంక్షన్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగింది. మృతులు ఇద్దరూ తమ కుటుంబాలకు ఒక్కగానొక్క కొడుకులు. కుమారుల మృతితో కన్నతల్లుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవానికి ఘన ఏర్పాట్లు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం (ఏప్రిల్ 6) సందర్భంగా శనివారం రామగుండంలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలోని బీజేపీ జెండా గద్దెను శుభ్రపరచి రంగులు వేసి అలంకరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని స్వయంగా జెండా గద్దెకు రంగులు వేశారు. ఆమె మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి జెండా కార్యక్రమాలను నిర్వహించాలని, 5న ప్రతి కార్యకర్త తమ ఇళ్లపై బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. 6 న అన్ని డివిజన్లలో ఘనంగా వేడుకలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణ, తడగొండ నరసయ్య, పాకాల నరసింహారెడ్డి, కోడూరు రమేష్, జక్కుల నరహరి, మామిడి వీరేశం, అంకరి భరత్, గంగారాజు, జక్కుల ప్రవీణ్, వెంకటేష్, నరేష్, శిలారపు కళ్యాణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యాలయంపై పరిపాలన చేతకాక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే చర్య

- రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గుండాల పాలన నడుస్తున్నది
- మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యాలయంపై పరిపాలన చేతకాక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే చర్య, రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గుండాల పాలన నడుస్తున్నది...ఎన్నికల హామీల అమలు వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి “డైవర్షన్ పాలిటిక్స్” కోసమే ఈ దాడి... గజ్వేల్ లోని మాజీ ముఖ్యమంత్రి, కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని ఖండిస్తున్నమని మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుకోరుకంటి చందర్ పెర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ దాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నల్లో జరిగిన దాడి అని, దీనికి పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డి దని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నామనే గర్వంతో వివేకం కోల్పోయి కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనా తీరును ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ పాలనలో ఇలాంటి దాడులు కొత్త కాదని, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు రోజు వారిగా జరగడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు వైఫల్యాలు, సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి “డైవర్షన్ పాలిటిక్స్”కు పాల్పడుతోందని అందుకే కెసిఆర్ గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేయించారని తీవ్రంగా ఆరోపించారు. అసలు రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. రాక్షస పాలన నడుస్తోందని, శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు మారిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన అని చెబుతూ... రాక్షస పాలనను నడుపుతున్నరని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పాలన గాలికి వదిలేసి, ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచారంలో బిజీగా ఉన్నారని ఆయన అన్నారు. మీరు చేస్తున్న దౌర్జన్యాలు, నిర్బంధ చర్యలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వెనుకడుగు వేయరని, ప్రజల మధ్య మిమ్మల్ని ప్రశ్నిస్తూ, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు

## సాయికుమార్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సమాజ సేవనే తన జీవిత లక్ష్యంగా భావిస్తూ ఎల్లప్పుడూ ముందడుగు వేస్తూ ఉండే రామగుండం స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్యవేదిక కోశాధికారి, శ్రీ భగవతీ యూత్ ప్రధాన కార్యదర్శి, ఎన్‌టిపిసి ఆర్య వైశ్య యువ నాయకుడు పైడా సాయి కుమార్ తన పుట్టినరోజును ప్రత్యేకంగా సేవా దినంగా మార్చి సమాజానికి ఆదర్శంగా నిలిచారు.

తన పుట్టినరోజు సందర్భంగా ఆయన నిర్వహించిన సేవా కార్యక్రమాలు నిజంగా ప్రశంసనీయమైనవి. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం ఎన్‌టిపిసి మెడిపల్లి సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేసి,అలాగే జ్యోతి గాంధీ ఫౌండేషన్ సహకారంతో వృద్ధులకు పాకెట్ మనీ అందజేసి వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు. చివరిగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బన్లు పంపిణీ చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భగవతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కంకటి రవి గౌడ్ వైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




### ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో..

## పరిసర ప్రాంతాలను కూడా అలాగే శుభ్రంగా ఉంచుకోవాలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న మాదిరిగా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి గారు ప్రజలను అభ్యర్థించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 11 వ డివిజన్ సంజయ్ నగర్ , జ్యోతి నగర్ ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ కారెశీగుల రమ్య , నాయకులు దాసరి విజయ్ తదితరులతో కలసి ఆయన పర్యటించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సహకరించి చెత్త బయట వేయకపోతే కాలువలన్నీ సాఫీగా ప్రవహించి పూడిక తొలగించడానికి డబ్బులు ఖర్చు చేయవలసిన అవసరం ఉండదని అన్నారు. కాలువల్లో పూడిక తొలగిస్తుంటే పాడై పోయిన కూలర్లు , పరుపులు వంటి భారీ వస్తువులు కూడా బయట పడడం విచారకరమని అన్నారు. కాలువ ప్రవాహానికి ఆటంకం కలిగించే ఈ తరహా వస్తువులు వేసిన వారికి జరిమానా విధించక తప్పదని అన్నారు. గతంలో మాదిరిగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసే ఆర్థిక భారం పడకుండా మునిసిపల్ వాహనాలు , సిబ్బంది సేవలను ఉపయోగించుకుంటూ శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా రోడ్ల ప్రక్కన అడ్డంగా పెరిగిన కొమ్మలు , చెట్లు తొలగించారు. పిచ్చి చెట్లు , పొదలు తొలగించి శుభ్రం చేశారు. ఫైవ్ ఇంక్ లైన్ వంతెన వద్ద రైల్వే ట్రాక్ ప్రక్కన కాలువలో చైన్ జె సి బి సహాయంతో పూడిక మొత్తం తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. సంజయ్ నగర్ లో అర్థాంతరంగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేసి స్వశక్తి మహిళలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సంజయ్ నగర్ లోని ప్రభుత్వ పాటశాల కూడా సందర్శించారు. తమ ఇళ్లపైన ప్రమాదకరంగా తీగలు వేలాడు తున్నాయని పలువురు దృష్టికి తీసుకురాగా చర్య తీసుకోవాలని ట్రాన్స్ కొ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ సేవలు సరిగా అందుతున్నాయా అని ఆరా తీశారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా కాలువ కూడా నిర్మిస్తామని అన్నారు. ప్రతి చివరి ఇంటి వరకు మంచి నీళ్లందిస్తామని అన్నారు. కాగా 11 వ డివిజన్ ప్రజలు ఆయనకి సాదరంగా స్వాగతం పలకడంతో పాటు అభిమానంగా ఆయన అభిరుచి మేరకు నోటు పుస్తకాలు అందజేశారు . వృద్దురాలు దాసరి కొమురమ్మ కూడా తన వంతుగా నోట్ పుస్తకం ఇవ్వడంతో మేయర్ ఆమె అభిమానానికి మురిసిపోయారు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య గారు కార్పొరేటర్లు వడ్లూరి రవి , దాసరి సాంబమూర్తి , చిదురాల నాగరాజు , డేవిడ్ రాజు నాయకులు గడ్డం శ్రీనివాస్ , చుక్కల శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి . ఇ .ఇ . అఫ్తాబ్ , ఎ . ఇ అన్వేష్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ జవాన్ అడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









### హైదరాబాద్‌లో ఏప్రిల్ 10, 11న

## అరుణోదయ తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 10, 11 తేదీలలో జరగనున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభలను విజయవంతం చేయాలని సమాఖ్య రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న పిలుపునిచ్చారు. ఈ మహాసభల సందర్భంగా వాల్ పోస్టర్‌ను ఎన్టీపీసీ ఐఎఫ్టియు కార్యాలయంలో అరుణోదయ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బతుకుల రాజన్న మాట్లాడుతూ, దోపిడి, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాల పోరాటాలకు బలంగా నిలిచిన ప్రజా సాంస్కృతిక ఉద్యమమే అరుణోదయ సమాఖ్య అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో, బండి యాదగిరి వంటి విప్లవ కవుల వారసత్వాన్ని కొనసాగిస్తూ, నక్సల్బరీ ఉద్యమ ప్రభావంతో 1974లో అరుణోదయ సమాఖ్య ఆవిర్భవించిందన్నారు. గత 52 సంవత్సరాలుగా సమాఖ్య డప్పుల దరువులతో, జనపద కళారూపాలతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ పోరాట పంథాను కొనసాగిస్తోందని చెప్పారు. సామ్రాజ్యవాద, భూస్వామ్య సంస్కృతులను ప్రతిఘటిస్తూ నూతన ప్రజాస్వామ్య సంస్కృతిని నిర్మించేందుకు భూమి, భుక్తి, విముక్తి కోసం పీడిత వర్గాలతో కలిసి ఉద్యమాలు సాగిస్తోందని తెలిపారు. గరికపాటి రాజారావు నుంచి కానూరు వెంకటేశ్వరరావు, అరుణోదయ రామారావు, పల్స బిక్షం, వై. వెంకన్న, కోడి శ్రీరాములు, సుబ్బారావు వంటి అమర కళాకారుల సేవలను ఈ సందర్భంగా స్మరించారు. రాబోయే మహాసభల్లో గత ఉద్యమాలపై సమీక్ష నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు కవులు, కళాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, అరుణోదయ జిల్లా నాయకులు జనగామ బానేష్, ఓ. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ సెంటర్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ 119 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై ప్రసాద్ డాక్టర్ రవి సుధా అంబిక రమ్య జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్ మాట్లాడుతూ రామ్ భారత స్వాతంత్రోద్యమంలో మరియు దేశ ఉప ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ దేశంలోని ప్రజలకి సామాజిక న్యాయం సమానత్వం అణగారిన వర్గాల అభివృద్ధికై చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై ప్రసాద్ అధ్యాపకులు డాక్టర్ చెరుకు రవి డాక్టర్ సుధా డాక్టర్ అంబిక రమ్య శ్రీ జ్యోతి ఎంబీఏ ఎం కామ్ ఎంసీఏ విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో బాబు జగ్జీవన్ గారి పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి ఎంబీఏ కి చెందిన జి దయాకర్ మరియు ద్వితీయ బహుమతి రూబెన్ తృతీయ బహుమతి జె శ్రీ వర్ష పొందారు.



# మహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేద్దాం

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 04(అక్షరం న్యూస్)


బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ లు అంబాల రాజేందర్, మామిడిపెల్లి బాపయ్యలి ల ఆధ్వర్యంలోలిమహనీయుల జయంతోత్సవాలను విజయవంతం చేద్దాం అనిబాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ లు అంబాల రాజేందర్, మామిడిపెల్లి బాపయ్యలిఆధ్వర్యంలో శనివారంఓదెల మండలం పోత్కపెల్లి లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావరణలో మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండు గలా ఘనంగా నిర్వహించుకుందామని పెద్దపల్లి జిల్లా జయంతోత్సవాల కమిటీ పిలుపునిచ్చారు సందర్భంగా మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా పెద్దసంఖ్యలో హాజ రై విజయవంతం చేయాలన్నారు. కమాన్ చౌరస్తా నుంచి కోలాటం, దప్పు సప్పుడులతో అంబేద్కర్, జగ్జీవన్రామ్ విగ్రహాల వరకు భారీ ర్యాలీ నిర్వ హిస్తున్నామని తెలిపారు. ప్రతి పల్లె నుంచి ఆయా రోజుల్లో జిల్లా కేంద్రం లో నిర్వహించే వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై, ఘన నివాళిఅర్పించాలని కోరారు. వివిధ ప్రజాసంఘాల నేతలు, సర్పంచ్ లు, కౌన్సి లర్లు, కార్పొరేటర్న్, వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరై వారిని సర్మిం చుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయర మణరావు, మంత్రులు అల్లూరి లక్ష్మణ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు సైతం హా జరు కావాలని జయంతోత్సవ కమిటీ తరుపున ఆహ్వానిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ చైర్మెన్ అంబాల రాజేందర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడిపెల్లి బాపయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందశీ, అంబాల కొమురయ్య, శనిగరం కుమార్ ,కుక్క అశోక్, బొంకూరి నరేందర్, కుక్క శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.ఓదెల మండలం పోత్కపెల్లి లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావరణలో పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండు గలా ఘనంగా నిర్వహించుకుందామని పెద్దపల్లి జిల్లా జయంతోత్సవాల కమిటీ పిలుపునిచ్చింది. ఈరోజు పోత్కపెల్లి లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా పెద్దసంఖ్యలో హాజ రై విజయవంతం చేయాలన్నారు. కమాన్ చౌరస్తా నుంచి కోలాటం, దప్పు సప్పుడులతో అంబేద్కర్, జగ్జీవన్రామ్ విగ్రహాల వరకు భారీ ర్యాలీ నిర్వ హిస్తున్నామని తెలిపారు.



ప్రతి పల్లె నుంచి ఆయా రోజుల్లో జిల్లా కేంద్రం లో నిర్వహించే వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై, ఘన నివాళిఅర్పించాలని కోరారు. వివిధ ప్రజాసంఘాల నేతలు, సర్పంచ్ లు, కౌన్సి లర్లు, కార్పొరేటర్న్, వివిధ రాజకీయ పార్టీల నేతలు హజరై వారిని సర్మిం చుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయర మణరావు, మంత్రులు అల్లూరి లక్ష్మణ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు సైతం హా జరు కావాలని జయంతోత్సవ కమిటీ తరుపున ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ చైర్మెన్ అంబాల రాజేందర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడిపెల్లి బాపయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందశీ, అంబాల కొమురయ్య, శనిగరం కుమార్ ,కుక్క అశోక్, బొంకూరి నరేందర్, కుక్క శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ వద్ద 'సంత'పైపోలీసులకుఫిర్యాదు

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 4(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని +జజ పెట్రోల్ బంక్ వద్ద ప్రమాదశీ ఉందని ప్రతి శుక్రవారం బంక్ ఆవరణలో సంత, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇ బ్బ ం ద ు ల ు ఎదురవుతున్నాయి పెట్రోల్ బంక్ వంటి అత్యంత ప్రమాదకర ప్రాంతంలో జనసమ్మర్థం పెరగడం వల్ల ఏదైనా అపశ్రుతి జరిగితే భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. +జజ డీఎం దేవా, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంక్ ముందు కూరగాయల షాపులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని ఆయన కోరారు.



శ్రీయుత గౌరవనీయులైన పంచాయితీ కార్యదర్శి కొత్తగూడ గారికి నమస్కరించి రాయునది ఏమనగా.

విషయం :- జేసీసీ Petrol బంక్ ఎదుట ప్రతి శుక్రవారం సంత రోజున చిన్న చిన్న వ్యాపారులను తొలగించుట గూర్చి.

తమరితో తెలియజేయునది ఏమనగా జేసీసీ కొత్తగూడ HP Petrol బంకు నందు ప్రతి శుక్రవారం సంత రోజు Petrol బంకు ఎదురుగా చిన్న చిన్న కూరగాయలు,పండ్లు మొదలగు వ్యాపారస్తులు Petrol బంకు స్థలము ఆక్రమించుకోవడం వల్ల Petrol & డీజిల్ కొరకు వచ్చే వాహనదారులు బంకు లోపట రావడానికి మరియు తిరిగి వెళ్ళడానికి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు కావున అట్టి వ్యాపారస్తులను బంకు ఎదురుగా సంత ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోగలరని మనవి.

దీని వెంట పేపర్ ప్రకటన జత చేయనైనది

ఇట్లు

దీని ప్రతినిది 1. DPO మహబూబాబాద్ గారికి సమాచార నిమిత్తం సమర్పించ నైనది

2. DM జే సి సి ... గారికి సమాచార నిమిత్తం సమర్పించ నైనది

3. SI కొత్తగూడ గారికి సమాచార నిమిత్తం సమర్పించ నైనది

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై దీకొండ రమేష్




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 04(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల, పోత్కపల్లి గ్రామలలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మరియు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారుఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, నిబంధనల ఉల్లంఘన: తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు ఆర్ సి , లైసెన్స్, ఇన్సూరెన్స్) లేని వాహనాలను గుర్తించి, వాటిపై జరిమానాలు విధించడం జరిగిందని అదేవిధంగా నంబర్ ప్లేట్లు: నంబర్ ప్లేట్లు సక్రమంగా లేని మరియు ట్యాంపరింగ్ చేసిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మరియు మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయడం జరిగింది. వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరుతున్నాము.



## చింతకుంట్ల నరేందర్ రెడ్డి సేవలు మరువలేనివి

- **నివాళులు అర్పించిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 4:

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్ రెడ్డి పెద్ద కర్మ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నరేందర్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య గుర్తు చేసుకున్నారు. తండ్రి • సామానులైన నరేందర్ రెడ్డిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే నాయకుడు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి పెద్ద అన్నలా ఉండే నరేందర్ రెడ్డి మన మధ్య లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, కౌన్సిలర్లు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జనాభా గణనపై తహసీల్దార్ గ్రామాలలో పర్యటన



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఎప్రిల్ 04 అక్షరం న్యూస్:

రామగిరి మండల తాహసీల్దార్ పర్నాంది సుమన్ శనివారం పలు గ్రామాలలో పర్యటించారు. జనాభా గణనపై సర్వే నిర్వహించడానికి ఆయన ముందస్తుగా రత్నాపూర్, నాగపల్లి, లద్నాపూర్, గ్రామాలలో పర్యటించారు. ప్రతి గ్రామంలో జనాభా లెక్కలు చేయాలంటే, ముందుగా బ్లాకులు ఏర్పాటు చేస్తారు. సుమారు 700 నుండి 800 జనాభా మధ్య ఒక బ్లాక్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మండల స్టాటటికల్ ఆఫీసర్ అల్వాల రమ్యతో కలిసి ఆయా గ్రామ పంచాయతీలలో నీ వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమ పీవీరావు, వనం రామచందర్ రావు,కొండవేన దివ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళ...సాధనాసుర విద్య ప్రదర్శన

- **పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శనలు...**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 04 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శనివారం సాధనాసురులు తమ విద్యను ప్రదర్శించారు. గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు కట్టేకొల్ల సంపత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు సాధనాసుర కళాకారులకు రూ: 1500 ల ఆర్థిక సాయం అందించారు. వీణవంక మండలం చల్లూరి గ్రామానికి చెందిన 8 మంది సాధనసురులు తమ ప్రదర్శనను కొనసాగించారు. గంజి సింహాద్రి, చెన్నూరి రాజయ్య, పసునూరి చంద్రయ్య, గంజి సమ్మయ్య, గంజి రజనీకాంత్, గంజి కిషన్, ఆడెపు నరేష్, చింతకింది మనోహర్ తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు. కర్ర సాము, ముక్కుల నుండి నీరు తీయడం, నెత్తిపై పొయ్యి పెట్టుకోవడము, నీటి నుండి పసుపు తీయడం, రాళ్ల విగ్రహాలను తీయడం వంటి సాధనాసుర ప్రదర్శనలు నిర్వహించారు. తమ వంశస్తుల నుండి ఈ కళ తమకు అబ్బడం జరిగిందని కళాకారులు తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఈ గ్రామాలలో తమ సాధనాసుర కళ ప్రదర్శన నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అద్యక్షుడు కట్టేకోల సంపత్ కుమార్, కోశాధికారి, కట్టేకోల మల్లేశ్, బుదారపు రాజు, కట్టేకోల ఓదెలు, తుల రాయమల్లు, కట్టేకోల మహేశ్, గుడ్ల రమేష్, కట్టేకోల శేఖర్, గుడెల్లి కిరణ్, బుదారపు బాపు, బుదారపు చంద్రయ్య, సుంక రాజయ్య మేస్త్రీ, కట్కూరి శంకర్, కట్టేకోల బన్నీ, కొరండ్ల సన్నీ, రెమ్మ సతీష్, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



ములుగు జిల్లా/ములుగు /ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్)

ములుగు మండలం లోని లాలాయిగూడెం గ్రామానికి చెందిన గాందేర్ల సమ్మయ్య వయస్సు 120 అనారోగ్యం తో చికిత్స పొందుతూ శు క్రవారం ఉదయం 9.30 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## సేగ్రియేషన్ షెడ్డులో పనులను పరిశీలించిన సర్పంచ్ పల్లె



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఎప్రిల్ 04 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సేగ్రియేషన్ షెడ్డులో పనులను శనివారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. సేగ్రియేషన్ షెడ్డులో చెత్తాచెదారం వేరుచేయాలని ఆమె సూచించారు. వైకుంఠధామం ఏరియాలోని రోడ్డు పక్కన ఉన్న చెత్తాచెదారం తొలగింపు తో పాటు చెట్ల కొమ్మలను కొట్టివేయించారు.



# నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు... ఆకస్మిక వాహన తనిఖీలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ ఐ





రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని జి ఎం ఆఫీస్ వద్ద, 5 ఇంక్లైన్ చౌరస్తా, అడ్డగుంటపల్లి, పలు ప్రాంతాలలో నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా






కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించారు.

## సి ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్‌లు మరియు భర్తలు





మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 4(అక్షరం న్యూస్ )
గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సి ఐ వినయ్ కుమార్ ని గంగారం మండల సర్పంచ్ లు మరియు భర్త లు జెజ్జరి రాము ఈసం సురేష్ పూనెం సంధ్య రాణి ఈర్ప స్వరూప తాటి కృష్ణ రావు బచ్చల లక్ష్మన్ రావు మేడ స్వరూప శనివారం గూడూరు పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

## కృష్ణవేణి లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 04 అక్షరం న్యూస్:
స్థానిక కృష్ణవేణి విద్యా సంస్థల ఆధ్వర్యంలో పన్నూరు లో గల సాయిరాం గార్డెన్స్ లో శనివారం యూకేజీ మరియు 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పిల్లలు చేసిన సాంస్కృతిక కూచిపూడి నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు... ఆకస్మిక వాహన తనిఖీలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 04 అక్షరం న్యూస్:
రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కల్వచర్ల లో నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## సిఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ ఈసం పుష్పలత సురేందర్



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 4(అక్షరం న్యూస్ )మహబూబాబాద్ జిల్లా గూడూరు సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వినయ్ కుమార్ కొత్తగూడ మండలం బత్తులపల్లి సర్పంచ్ ఈసం పుష్పలత సురేందర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారుకొత్తగూడ పోలీస్ స్టేషన్‌లో సీఐని కలిసిన సర్పంచ్, ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ సమస్యలపై చర్చించి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్న స్కూల్స్‌పై చర్యలు కోరుతూ వినతిపత్రం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల వసూలు కోసం విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపిస్తూ విద్యార్థి, యువజన సంఘాలు శనివారం స్థానిక విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కు వినతిపత్రం సమర్పించాయి.ఈ నెల 8వ తేదీ నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ప్రైమరీ నుంచి 9వ తరగతి వరకు హాల్ టికెట్లు ముద్రించి, పూర్తి ఫీజు చెల్లించినప్పుడే పరీక్షలకు అనుమతి ఇస్తామని ఒత్తిడి తెస్తున్నాయని సంఘాల నేతలు తెలిపారు.సప్తగిరి కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్‌కు అవసరమైన అనుమతులు లేకపోయినా ప్రచారం నిర్వహించడం, అలాగే సీబీఎస్ఈ అనుమతి లేకుండానే అడ్మిషన్లు చేపట్టడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత యాజమాన్యాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సొంత పాఠ్యపుస్తకాలు విక్రయించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, ఫీజుల నిర్ణయంలో తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఓపెన్ పర్మిషన్‌తో పాఠశాలలు నడిపేవారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 04 అక్షరం న్యూస్ :
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ను శనివారం పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. నూతనంగా ఇటీవల సర్పంచిగా ఎన్నిక కావడంతో సంఘ సమావేశ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు, కట్టేకోల సంపత్ కుమార్, కోశాధికారి కట్టేకోల మల్లేశ్, బుదారపు రాజు, కట్టేకోల ఓదెలు, తుల రాయమల్లు, కట్టేకోల మహేశ్, గుడ్ల రమేష్, కట్టేకోల శేఖర్, గుడెల్లి కిరణ్, బుదారపు బాపు, బుదారపు చంద్రయ్య, సుంక రాజయ్య మేస్త్రీ, కట్కూరి శంకర్, కట్టేకోల బన్నీ, కొరండ్ల సన్నీ, రెమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో మాజీ మావోయిస్టు నేత మల్ల రాజిరెడ్డి పర్యటన

- **మర్యాదపూర్వకంగా కలిసి శాల తో సత్కరించిన మాజీ ఎంపీపీ**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 04 అక్షరం న్యూస్:
మాజీ మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు మల్ల రాజిరెడ్డి శనివారం మంథని ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను రామగిరి మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరంఆయన తన స్వగ్రామం చేరుకొని బంధువులు, కుటుంబ సభ్యులు సన్నిహిత మిత్రులను కలిసి పలు విషయాలపై చర్చించారు. వారి యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు ప్రాంతీయ పరిస్థితులు, వ్యక్తిగత విషయాలు, పాత జ్ఞాపకాలు గురించి మాట్లాడుకున్నారు.సుదీర్ఘ కాలం తర్వాత మంథని ప్రాంతానికి వచ్చిన మల్ల రాజిరెడ్డి, తనకు పరిచయమైన పలువురిని ఆప్యాయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనను కలిసి పరస్పరం అభివాదాలు చేసుకున్నారు. బంధుమిత్రులతో కలిసి కూర్చొని కుటుంబ విషయాలు, సామాజిక పరిస్థితులు తదితర అంశాలపై సాధకబాధకాలను తెల్చుకున్నారు.మాజీ మావోయిస్టు నాయకుడిగా ఒకప్పుడు ప్రాధాన్యం పొందిన మల్ల రాజిరెడ్డి ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడుపుతున్నారు.

## భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో అన్ని పోలీస్

# స్టేషన్ల పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో నాకాబందీ

- జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు: ఎస్పీ రోహిత్ రాజు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /4 ఏప్రిల్/ అక్షరం న్యూస్ : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో నాకాబంది కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు.శనివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు ఈ నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రతిష్టమైన ప్రణాళికతో వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, పాత నేరస్తులను కనుగొనడానికి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు.గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం,రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టడం,పాత నేరస్తులను కనిపెట్టే విధంగా ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ప్రతి ఒక్కరి వేలిముద్రలను తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు.








## నీటి దాత ఎమ్మెల్యే కు పాలాభిషేకం చేసిన రైతులు



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ (అక్షరం న్యూస్)

టేలాండ్ ప్రాంతాలకు పుష్కలంగా నీళ్లు అందించి పంటలు సమృద్ధిగా పండేందుకు అవకాశం కల్పించిన నీటి దాత ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావుకు గూడెం సర్పంచ్ చిట్ల రామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ డి 86 కాలువ నీరు సమృద్ధిగా రావడంతో పంటలకు ఎలాంటి ఇబ్బంది లేదని సంతోషం వ్యక్తం చేస్తూ రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ విజ్జన అంటేనే కాలువ నీళ్లు కాలువ నీళ్లు అంటేనే విజ్జన్న ప్రతి రైతు కలలో ఆనందం నింపడం కోసమే తమ ఆలోచన విధానం ఉంటుందని ప్రతి రైతు సంతోషంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకునే వ్యక్తి విజయ రమణారావు అని తాను ఎప్పటికీ రైతుల పక్షపాతి రైతులకు ఎలాంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా చూసుకునే వ్యక్తి ఎమ్మెల్యే విజయ రమణారావు అని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో టేలాండ్ ప్రాంతాలకు ఏప్రిల్ నెలలో నీరు అందేవి కావు ఎమ్మెల్యే గెలిచినప్పుడు నుంచి పుష్కలంగా నీళ్లు వస్తున్న సందర్భంగా గూడెం రైతులు పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్ల రామ్ ,ఉపసర్పంచ్ బుడిగే కుమారస్వామి, వార్డు సభ్యులు ఉప్పుల ప్రశాంత్, పట్టి శ్రీనివాస్, కర్ర శ్రీధర్, కర్ర రవీందర్, తిప్పరపు ప్రభాకర్ ,రైతులు కర్ర సదయ్య, విరముస్తి శ్రీనివాస్ ,కొత్తపెల్లి సదానందం, తదితరులు పాల్గొన్నారు

## వేడుకగా యస్.బి.ఐ.టి. కళాశాల వార్షికోత్సవం

# ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసాచార్యులు

- ప్రతి విద్యార్థికి ప్లేస్మెంట్ కల్పించడమే మాలక్ష్యం..
- కళాశాల చైర్మన్ గుండా కృష్ణ




ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ / ఏప్రిల్ 4 /అక్షరం న్యూస్ -:

ఖమ్మం యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం వేడుకగా జరిగాయి. విద్యార్థులు వారి బిజీబిజీ జీవితాన్ని కొంచెంసేపు వీడి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసాచార్యులు హాజరై విద్యార్థులకు ప్రేరణతో కూడిన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగితే దేనినైనా సాధించవచ్చన్నారు. విద్యార్థులు తెల్లవారుజామునే నిద్రలేచి ప్రణాళిక ప్రకారం విద్యను అభ్యశించాలన్నారు. కళాశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలు ఎంత ముఖ్యమో సమాజంలో జరిగే సంఘటనలు కూడా విద్యార్థి ఎదుగుదలకు అంత ముఖ్యమని అన్నారు. సమాజంలో జరిగే సంఘటనల ద్వారా మంచిని తీసుకొని చెడుని విసర్జించాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాలలో మహానగరాల కళాశాలలకు దీటుగా విద్యాభోదన కొనసాగుతుందని దీనికి తమ కళాశాల విద్యార్థులు సాధిస్తున్న ప్లేస్మెంట్ సాక్ష్యం అన్నారు. న్నారు. గత 3 సంవత్సరాలుగా తమ కళాశాల నూటికి నూరు శాతం ప్లేస్మెంట్స్ సాధిస్తుందని తెలిపారు. దీని వల్ల తమ కళాశాలకు ప్రతిష్టాత్మకమైన అటానమస్ హోదా లభించిందని అన్నారు. యస్.బి.ఐ.టి.లో రాష్ట్రంలోని పలు కళాశాలల కంటే మిన్నగా విద్యార్థులు ప్లేస్మెంట్స్ సాధిస్తున్నారని దీనికి కళాశాల యాజమాన్యం ఐ.బి.యమ్.. ఐ.సి.టి.సి., క్యాప్ జెమినీ, వర్త్యూసా వంటి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని ఆయా కంపెనీల ద్వారా విద్యార్థులకు అవసరమైన శిక్షణను పలు విభాగాలలో అందిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల వారు నిర్వహించే డ్రైవ్లో తమ విద్యార్థులు ఎక్కువ శాతం ఎంపిక అవుతున్నారని వివరించారు. ఇది తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా”

జి. ధాత్రి మట్లాడుతూ విద్యార్థులకు ప్లేస్మెంట్స్ అందించేందుకు తమ కళాశాలలో ప్రత్యేకమైన టి.పి.ఒ. విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగం విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కళాశాల వైస్చైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన యస్.బి.ఐ.టి. కళాశాల కీర్తిని మరింత ఇనుమడింప చేసేలా విద్యార్థులు నడుచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా”. జి. రాజ్కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాము అందిస్తున్న శిక్షణ వల్ల విద్యార్థులు అనేక మంది ఐ.టి. కంపెనీలు సైతం ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉన్నారని ఇది తమకు ఎంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా”ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## 700 మంది సింగరేణి కార్మికుల వారసులకు ఉద్యోగ నియామకాలు చేపట్టండి

- కార్మికుల కుటుంబాలను ఆదుకోండి
- ఆధార్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ ప్రేమ్ దయాల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /4 ఏప్రిల్/ అక్షరం న్యూస్ :

సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డు ద్వారా అన్ఫిట్ అయిన కార్మికుల వారసులకు వెంటనే ఉద్యోగాలు కల్పించాలంటూ తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఐఏఎస్ , గౌతమ్ పోట్రు ఐఏఎస్ డైరెక్టర్ పా ఒ ఫైనాన్స్ లకు అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ ఆధార్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ ఇంచార్జ్ బోడికళ ప్రేమ్ దయాల్ రెండు పేజీల లేఖను రాశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కారుణ్య నియామకాలు (మెడికల్ బోర్డ్) ద్వారా అన్ఫిట్ ప్రక్రియలో భాగంగా కార్మికులు అనారోగ్య కారణాల చేత ఇన్వాల్యుడేటెడ్ అయిన కార్మికుల వారసులు 700 మంది ఉద్యోగాల కోసం గత కొన్ని నెలలుగా ఎదురుచూస్తూ.. ఇటు కుటుంబ పెద్ద అనారోగ్య సమస్యలతో ఉద్యోగం చేయలేని పరిస్థితులలో అన్ఫిట్ కావడంతో వేతనాలు కోల్పోయారని, వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు ఎప్పుడు వస్తాయో అని ఆశ, ఆర్థిక నష్టం, మరోపక్క కార్మికుల వారసుల వయసు పెరుగుతుండడంతో ఉద్యోగ సర్వీస్ కాలాన్ని నష్టపోతు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున విజిలెన్స్ విచారణ వంటి కారణాలచే కాలయాపన చేయకుండా, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న కార్మికుల వారసులకు వెంటనే నియామకాలు చేపట్టి ఉద్యోగాలు కల్పించాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా గతంలో సింగరేణి మనుగడకు సంబంధించి అధికారికంగా బొగ్గు బావులు మూతపడే అవకాశాలు ఉన్నాయంటూ సంస్థ ఉన్నతాధికారులు ప్రకటనలు చేశారు. ఆ దిశగా ఆలోచిస్తే ఉద్యోగ నియామకాలు చేపట్టడానికి ఖాళీలు ఉన్నాయా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కావున అన్ఫిట్ అయిన కార్మికుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## రుద్రంపూర్ కార్మిక వాడల్లో ఏ రోడ్డు చూసిన గుంతల మయం

- రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ జిఎం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /4 ఏప్రిల్/ అక్షరం న్యూస్ :

కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, నాలేరియా,ఎర్రగడ్డ, గౌతమ్ పూర్, ధన్బాద్, త్రీ ఇంక్లైన్, మరియు రామవరం నాగయ్య గడ్డ, పంజాబ్ గడ్డ, నెహ్రూ బస్తి, అన్ని ఏరియాలో మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం రోడ్లన్నీ తవ్వి అస్తవ్యస్తంగా తయారై రోడ్లు అన్ని గుంతలు ఏర్పడి తరచు యాక్సిడెంట్స్ అవుతున్నాయి, దీన్ని దృష్టిలో పెట్టుకొని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజును కలిసి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఏరియా జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి రోడ్లు వేసే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## జనక్ ప్రసాద్ కి గౌరవ డాక్టరేట్ ప్రదానం...

- ఐఎన్టీయూసీ నాయకుల హర్షం...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/4 ఏప్రిల్/ అక్షరం న్యూస్ :

సింగరేణి లో ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కింది. కార్మికుల హక్కుల పరిరక్షణలో, ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. జిహెచ్ఆర్టీ ఇండియా సంస్థ, వెబ్బిఐసి యూనివర్సిటీ, ఏఐయూ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ డాక్టరేట్ ప్రదానం కార్యక్రమం న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, ప్రతినిధులు హాజరు కాగా ఆఫ్ఘనిస్తాన్, ఎథియోపియా, ఘానా దేశాల కాన్సులేట్ జనరల్స్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన యూనియన్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై జనక్ ప్రసాద్ కి డాక్టరేట్ పట్టాను అందజేశారు. కార్మికుల సంక్షేమం కోసం వారి సేవలను గుర్తించి వారికి ఈ డాక్టరేట్ ప్రదానం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ , కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ యూనియన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## వైరా ఏసీపీ సారంగపానిని సన్మానించిన సరికొండ అప్పలరాజు..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్ -:

వైరా పోలీస్ అడిషనల్ కమిషనర్ సారంగపాణిని తల్లాడ పట్టణానికి చెందిన మట్టమ్మ హోటల్ అధినేత సరికొండ అప్పలరాజు కలిశారు. శనివారం వైరాలోని ఏసీపీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన శాలువాలతో సన్మానించి సత్కరించారు. గతంలో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన ఆయనతో కొద్దిసేపు బాగోగులను చర్చించుకున్నారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష..

- పోరాటం లేనిదే సమస్యలు పరిష్కారం కావు..
- టీడబ్ల్యూజేఫ్ ( హెచ్-2843) వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 4(అక్షరం న్యూస్ -: :-జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం,పాలకులు చూపుతున్న వివక్ష,నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పని చేస్తున్న పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడిచినా, ఇంతవరకు జర్నలిస్టులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని ఆయన ధ్వజమెత్తారు. అక్రిడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా అంర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఖమ్మం జిల్లాలో చాలా ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఇళ్ళస్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ ( హెచ్-2843) నాయకులు జర్నలిస్టుల సమస్యల, సంక్షేమం వైపు దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి నగేష్,లీగల్ అడ్వయిజర్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.బిబిబిబి ఈ జనరల్ బాడీ సమావేశంలో ఈ




రోజున కొత్త కమిటీ ఎన్నికఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక..తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీ.డబ్ల్యూ.జే.ఎఫ్) ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడుగా నానబాల రామకృష్ణ ,ప్రధాన కార్యదర్శి గా అర్వపల్లి నగేష్, కోశాధికారి గా వేములకొండ రమేష్ కుమార్ లను తో పాటు పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా టి.బి.జే.ఎ అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా, కార్యదర్శి కాసోజుశ్రీధర్ , టీబీజేఏ ఖమ్మం నగర అధ్యక్షుడు వెలుగోటి వెంకట్ ,,,కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి,,టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం నగర అధ్యక్షుడు గంటేల కుమార్ ,,కార్యదర్శి కప్పల మధు,,,ఖమ్మం ప్రెస్ క్లబ్అధ్యక్షుడు ఆన్నోటి శ్రీనివాస్ కార్యదర్శి మల్లెల శిల్ప ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడుఅమరబోయిన ఉపేందర్ కార్యదర్శి చెరుకుమల్లి సతీష్ ,మరియు జిల్లా సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, నాగకృష్ణ, ఈసీ మెంబర్స్మామిడాల వీరబాబు, మహమ్మద్ షకిల్ పాషా, లింగాల రామ్మూర్తి, ఓరుగంటి కిరణ్, ఎలిశెట్టి రామకృష్ణ బాబు, కల్లేపల్లి లింగయ్య, స్వాతి, శివ, జగదీష్గౌరవ ప్రధాన సలహాదారుడు కొదుమూరి జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై రాకపోకలు ప్రారంభం...

ఖమ్మం జిల్లా/ వైరా టౌన్/ఏప్రిల్ 4 / అక్షరం న్యూస్ -:

ఖమ్మం టు దేవరపల్లి జాతీయ రహదారి పై రాక




పోకలను అనుమతిస్తూ నేషనల్ రోడ్స్ అధారిటీ శనివారం సైన్ బోర్డులు పెట్టింది. గ్రీన్ ఫీల్డ్ హైవే మొత్తం పనులు పూర్తయినా ఖమ్మం సమీపం లోని ధ్వంసలాపురం వద్ద మునేటి పై బ్రిడ్జి పనులు పూర్తి కానందున మధ్య మధ్యలో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ జాతీయ రహదారి ని నేషనల్ రోడ్స్ అధారిటి అధికారికంగా








ప్రారంభించాల్సి ఉన్నది. అయినా నేటి నుండి రాకపోకలకు ఎట్టి అభ్యంతరాలు లేవని బోర్డు లు ఏర్పాటు చేసింది . దీని వలన హైదరాబాదు నుండి రాజమండ్రి వెళ్ళుటకు సౌకర్యవంతమైన రోడ్డు మార్గం ఏర్పడినందున ఖమ్మం జిల్లా వాహన దారులు తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లా వాహన దారులకు సుఖవంతమైన ప్రయాణం లభించనుంది.

## మానవ వినియోగానికి పనికిరాని, పాడైన చక్కెర వేలం....

- పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత.



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్ -: తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ద్వారా జిల్లాలో మానవ వినియోగానికి పనికిరాని, పాడైపోయిన చక్కెర కోసం వేలం పాట నిర్వహిస్తున్నట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 23.842 మెట్రిక్ టన్నుల చక్కెర వేలం వేయనున్నట్లు, ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి, వైరా, ఎన్కూరు, సత్తుపల్లి ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో వేలం పాట నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఖమ్మం అర్బన్లో 0.538 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 8న, నేలకొండపల్లిలో 5.013 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 9న, ఎన్కూరులో 0.067 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 10న ఉదయం 11.00 గంటలకు, అలాగే వైరాలో 12.523 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 9న, సత్తుపల్లిలో 5.701 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 10న సాయంత్రం 4 గంటలకు వేలం నిర్వహించ బడతాయని తెలిపారు.తెలంగాణలోని డిస్టిల్లరీ యూనిట్ల నుండి టన్నులు ప్రాతిపదికన వేలం రేట్లు ఆహ్వానించబడతాయని, వేలం విజేత అన్ని ఎత్తే, శుభ్రపరిచే ఖర్చులను భరించాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో తెలిపారు.

## క్యాతనపల్లి మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా

- చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్మన్ గా మిట్టపల్లి సరిత.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 4/అక్షరం న్యూస్: ఉమ్మడి జిల్లాలో ఉత్కంఠ రేపిన క్యాతనపల్లి మున్సిపల్ పీఠం ఎట్టకేలకు బి.ఆర్.ఎస్ కైవసం చేసుకుంది. కోర్టు తీర్పు మేరకు శనివారం నిర్వహించిన ఈ ఎన్నిక హై టెన్షన్ వాతావరణంలో సాగింది. మెజారిటీ సభ్యులున్న బి.ఆర్.ఎస్ ఎట్టకేలకు మున్సిపల్ చైర్ పర్సన్ గా గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్మన్ గా మిట్టపల్లి సరిత లను ఎన్నుకున్నారు. మెజారిటీ సభ్యులు వీరిని ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి చంద్రయ్య తెలిపారు. క్యాతనపల్లి లో మొత్తం 22 స్థానాలు ఉండగా బి.ఆర్.ఎస్ దాని మిత్రపక్షం సిపిఐ కలిసి పోటీ చేసి మెజారిటీ స్థానాలు 14 మంది గెలుపొందారు. కేవలం 7 సీట్లకే కాంగ్రెస్ పరిమితమైంది. చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ కు చెందిన కౌన్సిలర్ లు హాజరు కాకపోవడంతో చైర్మన్ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక ఎట్టకేలకు శనివారం ప్రశాంతంగా ముగియడంతో అటు పోలీసు యంత్రాంగం, ఇటు అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఉదయం నుండే బెల్లంపల్లి ఏసిపి పర్యవేక్షణలో బారీ బందోబస్తు చేపట్టారు. పట్టుబట్టి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చైర్ పర్సన్ పీఠం దక్కించుకోవాలని, క్యాతనపల్లి మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండా ఎగిరెందుకు పావులు కదిపి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిపై పై విజయం సాధించాడని బాహాటంగా చర్చించుకుంటున్నారు.



## ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయండి..

- అధికారులకు సిపిఐ వినతి..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ఏప్రిల్ 4 / అక్షరం న్యూస్ -:

: నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో నాగార్జున సాగర్ చీఫ్ ఇంజనీర్ మంగళ పూడి వెంకటేశ్వర్లుకు శనివారం ఈ మేరకు -వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు -ఎడమ కాలువ పరిధిలో సుమారు రెండున్నర లక్షల ఎకరాలు సాగవుతుందని ఆయన తెలిపారు. రెండవ పంటగా సాగు చేసిన వరి, మొక్కజొన్న, మిర్చితో పాటు ఇతర పంటలకు ఈనెలాఖరు వరకు సాగునీరు అవసరం ఉందన్నారు. వారబంధి లేదా నీటి విడుదల పరిమాణాన్ని తగ్గిస్తే చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఏప్రిల్ చివరి వరకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని కోరారు. దీనికి సిఈ స్పందిస్తూ నీటి అవసరాలు ఉన్న మాట వాస్తవమేనని ఉన్నతాధికారులతో మాట్లాడి ఈనెలాఖరు వరకు సాగునీటిని -అందించే ప్రయత్నం చేస్తామని, పంటలను కాపాడతామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నాయకులు నంబూరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట ప్రసాద్ కోలుకొని రెజ్లింగ్ లో సత్తా చాటాలి ...

- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 4 /అక్షరం న్యూస్ -: : చత్తీస్గడ్ రాష్ట్రంలో గత నెల 28న ప్రారంభమైన ఖేలో ఇండియా ట్రైబల్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా క్రీడాకారుడు ఏ వెంకటప్రసాద పలు విభాగాలలో సత్తా చాటి రెండు రౌండ్లు క్రీడాకారులపై ఆధిపత్యం సాధించి గెలుపొందగా క్వార్టర్ ఫైనల్ రౌండ్ పోటీలో తలపడుతుండగా కాలి మణికట్టు వద్ద ప్యాక్చర్ అవడంతో చతిస్గడ్ రాష్ట్రం రాయపూర్ లో శస్త్ర చికిత్స పూర్తిచేసుకుని చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు వెంకటప్రసాదను తన ఇంటికి వెళ్లి పరామర్శించారు.వెంకట ప్రసాద్ ఇటీవల కాలంలో అనేక జాతీయ స్థాయిలో జరిగిన యూనివర్సిటీస్ రెజ్లింగ్, ఫెడరేషన్ కప్, జాతీయ సాయి సీనియర్స్, పలు రెజ్లింగ్ పోటీలలో సత్తా చాటి అనేక పతకాలు బహుమతులు గెలుపొందడం ద్వారా జాతీయస్థాయిలో జిల్లా కీర్తిని చాటిన వెంకట ప్రసాద్ త్వరగా కోలుకుని మళ్లీ రెజ్లింగ్ పోటీలలో పాల్గొని సత్తా చాటి పతకాలు సాధించడం ద్వారా జిల్లా కు పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని నాగ సీతారాములు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, కోచ్ లో సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం లో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి ...




ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ఏప్రిల్ 4 / అక్షరం న్యూస్ -:

శనివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 31 వ వార్డు కి చెందిన దండి రామారావు దంపతులకి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి నూతన వస్త్రాలు బహుకరించి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నమ్మి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేరుస్తూ సామాన్య ప్రజల సొంతింటి కలలు నెరవేరుస్తుంది అని దానికి ఈ గృహప్రవేశమే ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకబత్తిన అనిత , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, భూక్యా సురేష్ నాయక్, పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.వి.చారీ, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్, పొన్నేకంటి నరసింహ రావు, ఏపూరి తరుణ్,కళ్లెం శేషి రెడ్డి, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న రైతులకు బాసట..





- **మద్దులపల్లి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 4 (అక్షరం న్యూస్ –: : రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనితతో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**శుభకార్యక్రమలకు హాజరు..**

అలాగే కూసుమంచి మండలం లోక్య తండా గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకలకు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుడు దండి రామారావు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదు

- **మా హయాంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు.**
- **క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై స్పందించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 4/ అక్షరం న్యూస్ –:

చెన్నూరులో హింసను ప్రోత్సహిస్తే ఊరుకునేది లేదనీ అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఖబర్దార్ బాల్క సుమన్ అంటూ తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి హెచ్చరించారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలపై చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన స్పందించారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యవహారశైలిలో ఎలాంటి మార్పు లేదన్నారు. అందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారనీ ఎద్దేవా చేశారు. పాత సుమన్ లా మళ్లీ అదే రీతిలో వ్యవహరిస్తే చెన్నూరు ప్రజలు ఊరుకోరనీ మళ్ళీ తగిన గుణపాఠం చెప్తారనీ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో బట్టలిప్పి కొడతానని వ్యాఖ్యలు చేసినందుకే చెన్నూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలకు కట్టుబడి ఉన్నామనేదానికి నిదర్శనం ఈ క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ఉదాహరణ అని పేర్కొన్నారు. మొదటి నుంచి మేము ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించానన్నారు. కానీ బాల్క సుమన్ బీఆర్ఎస్ లీడర్లు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బదనం చే సందుకు ప్రయత్నించారన్నారు. ఈ క్రమంలోనే మా కాన్వాయ్ పై దాడి చేశారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో చెన్నూరు నియోజక వర్గంలో ఈసారి ఎన్నికలు జరిగాయన్నారు. కానీ టిఆర్ఎస్ హయాంలో బెదిరించి ఏకగ్రీవాలు చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్నా చరిత్ర బాల్క సుమన్ దే నన్నారు. బాల్క సుమన్ బెదిరింపు, రౌడీ రాజకీయాలు మేము చేయలేదనీ చేయబోమనీ స్పష్టం చేశారు. అలా చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత కి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు.



# పిల్లల వ్యక్తిత్వ వికాసంలోఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది

- **మునిసిపల్ చైర్మన్: పద్మ శ్రీకాంత్**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:పిల్లలవ్యక్తిత్వవికాసంలో ఉపాధ్యా యుల పాత్రఅమూల్యమైనదనిఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు శనివారం ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని జీవధాన్ హైస్కూల్ లో కిండర్ గార్డెన్ గ్రా డ్యుయేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారుఈకార్యక్రమానికిఆయన ముఖ్య అతిథిగాహాజరయ్యారు ఈ సందర్భంగా జీ వధాన్ యాజమాన్యం ఆయనకు శాలువా తో ఘనంగాసన్మానించారు ఈసందర్భంగా మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడు తూచిన్నారులవిద్యాభ్యాసంలో ప్రాథమిక దశ అత్యంత కీలకమని పేర్కొన్నారు చిన్న వయసులోనేపిల్లలకుఅందించేవిద్యమంచి విలువలు అలవాట్లు వారి భవిష్యత్తుకు బ లమైనపునాదిగా నిలుస్తాయని తె లిపారు విద్యఅనేది కేవలంపాఠ్యపుస్తకాలకే పరిమి తం కాకుండావ్యక్తిత్వవికాసానికి దోహదప డేలాఉండాలనినూచించారుపిల్లలవ్యక్తిత్వ వికాసంలోఉపాధ్యాయుల పాత్ర అమూల్య మని కొనియాడారు విద్యార్థులను సంస్కా రవంతులుగాతీర్చిదిద్దడంలోఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని అ న్నారుఅలాగే తల్లిదండ్రులుకూడా పిల్లల విద్యనడవడిపైప్రత్యేకశ్రద్ధచూపిస్తూ వారి నవంగ్ర అభివృద్ధికి సహకరించాలని సూచిం చారు అనంతరం మునిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రాడ్యుయే షన్ పూర్తిచేసినచిన్నారులను అభినంది స్తూవారుభవిష్యత్తులో ఉన్నత శిఖరాల ను అధిరోహించాలని ఆకాంక్షించారు విద్య తోపాటుమంచినడవడి క్రమశిక్షణ సా మా జిక బాధ్యతలను కూడా అలవరచుకోవాల నిసూచించారు ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించిన పాఠశాలయాజమా న్యం ఉపాధ్యాయులను చైర్మన్ పద్మ శ్రీకాం త్ ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్ర మంలో జీవధాన్ హైస్కూల్ ఫాదర్ బాబు వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ జ్యోబిష్ డీసీసీ ఉపా ధ్యక్షుడుమంచిర్యాలవిద్యాసాగర్ కాంగ్రెస్ నాయకులురఫీక్ తమ్మలశ్యామ్ విద్యార్థు లతల్లిదండ్రులుపాఠశాల సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు






## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- **మునిసిపల్ చైర్మన్: పద్మ శ్రీకాంత్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్: సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరమని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారుశనివారంమునిసిపల్ కార్యాల యంలో పట్టణ కేంద్రానికి చెందిన బాధితు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజే శారుఈకార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిల ర్ గాదెతిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ త దితరులు ఉన్నారు

## టెండర్ పేరుతో కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేయద్దు

- **సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్.**



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్ –:

టెండర్ పేరుతో కార్మికుల కుటుంబాల రోడ్డు పాలు చేస్తామంటే సహించేది లేదని కొత్త టెండర్ పిలిచి కార్మికులకు డ్యూటీ లను కల్పించాలని కోరుతూ ఆందోళన పిలుపు నిస్తున్నట్లు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సి.ఐ.టి.యూ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎస్.అండ్. పిసి కార్మికులతో కలిసి ఆయన మాట్లాడుతూ మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఎస్.అండ్ పీసీ ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు సంబంధించిన టెండర్ గడువు ముగిసి నెల రోజులు గడిచిపోతున్న, నేటికీ కొత్త టెండర్ పిలవకపోవడంతో దాని పైనే ఆధారపడిన దాదాపు 220 కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయన్నారు. దీనిపై అధికారులను పలుమార్లు కలిసిన రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తూ కార్మికులను ఆశ పెట్టడమే తప్ప, కార్మికులకు న్యాయం చేసే పద్ధతిలో అధికారులు వ్యవహరించడం లేదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మొత్తంలో ఉపాధి పొందే కార్మికుల విషయంలో నిర్లక్ష్యమే ప్రధాన కారణమా? లేకుంటే వారిని తొలగించేందుకే ఈ జాప్యం చేస్తున్నారా అనేది కార్మికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గత నెల రోజులుగా ఉపాధి లేక కార్మికులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారనీ ఇప్పటికైనా ఏరియా జిఎం దీనిపై స్పందించి, కొత్త టెండర్ పిలిచి, కార్మికులందరినీ వెంటనే వీధిలోకి తీసుకోవాలన్నారు. సోమవారం నుండి నిరసన, ఆందోళనలకు సైతం పిలుపునిస్తున్నామని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్'



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 4/ అక్షరం న్యూస్ :

మందమర్రి షాలోమ్ పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక దొర్ల బంగ్లా ఆవరణం నుండి ప్రారంభమై పట్టణంలో పలు విధులలో సాగుతూ పాత బస్టాండ్ వద్ద గల ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ముగించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఏలీయా మాట్లాడుతూ పట్టణంలోని క్రైస్తవులు, పాస్టర్ల ఆధ్వర్యంలో ఈ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించామన్నారు.క్రీస్తు ప్రపంచమానవాళి కొరకు సిలువలో ప్రాణం విడిచి తిరిగి మృత్యుంజయుడై లేచాడని తెలియజేయుటకు సమాజ ఐక్యతను తెలియజెప్పుటకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ దైవజనులు జాన్ ప్రసాద్, ఆనంద్, విజయ్, జూపక సాల్మోన్, జెర్మీయా, ఉపేందర్ సాల్మోన్ లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలి





- **జిల్లా కలెక్టర్: ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్: విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు శని వారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించారు ఈ సందర్భంగా హాస్టల్ గదులువంటగదినివరిశరా లనుక్షుణ్ణంగా పరిశీలించారు పలు రికార్డులు విద్యార్థులఅటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలిం చారుగతంలో హాస్టల్లోత్రాగునీటి సమస్య ఉన్ననేపథ్యంలో 2లక్షల వ్యయంతో బోర్వె ల్ పంప్సెట్ ఏర్పాటు చేసినవిషయాన్ని అ ధికారులు కలెక్టర్ కు వివరించారు ప్రస్తుతం త్రాగునీటి సౌకర్యం భోజనఏర్పాట్లు తదిత ర అంశాలపైకలెక్టర్ విద్యార్థులను సిబ్బంది నిఅడిగితెలుసుకున్నారువిద్యార్థులకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌ లిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చ ర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు అనంతరం విద్యార్థుల తో కలసిభోజనం చేశారుఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్ తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఎంపీడీవోప్రకాష్ కమిషనర్ మహేష్ కుమా ర్ ఎస్సై మహేష్ కుమార్ రీజినల్ కోఆర్డినే టర్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూరు గ్రామ సభలో ఉద్రిక్తత

- **సర్పంచ్ భర్త వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు**



కరీంనగర్ / చిగురుమామిడి/ఏప్రిల్ 04(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో చోటుచేసుకున్న సంఘటనలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశానికి గ్రామ ప్రజలు, మహిళలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, మండల స్థాయి అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభ జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నాయకుడు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రశ్నను లేవనెత్తగా, సర్పంచ్ లేదా సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. ఈ క్రమంలో సర్పంచ్ భర్త జోక్యం చేసుకుని ప్రశ్నించిన వ్యక్తిని దుర్భాషలాడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు కూడా ప్రశ్నించగా, అతనిపైనా అసభ్య పదజాలంతో దూషణలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభ అనేది ప్రజలు తమ సమస్యలు, సందేహాలు వెలిబుచ్చే వేదిక అని, అలాంటి చోట ప్రశ్నించే హక్కును అణగదొక్కడం అనుచితమని పేర్కొన్నారు. అధికారుల సమక్షంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ భర్తకు ఎలాంటి అధికారంతో ఇలా వ్యవహరించే హక్కు ఉందని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, ఒకే వ్యక్తి రెండు ప్రభుత్వ పదవులు చేపట్టి రెండు వేతనాలు పొందడం చట్టబద్ధమేనా అనే సందేహాలను కూడా కొందరు వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించాల్సిన సమయంలో ఒకరికి రెండు పదవులు ఇవ్వడం సరికాదని అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సాంబార్ బాబు, గజ్జల రాములు, పిట్టల రాజు, మరి రాజు, చంద్రయ్య, ప్రభాకర్ పటేల్, శ్రీనివాస్, సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పూదర వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఇంటర్మీడియట్ జిల్లానోడల్ అధికారి షేక్ సలాం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్:

కళాశాలలనాణ్యతనుపెంచివిద్యా ప్రమాణాలను మెరుగుపరచాలనే ఉద్దేశం తో ప్రతిసంవత్సరం జరిగే కళాశాలల గుర్తిం పు ప్రక్రియలో భాగంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ రజాక్ తో కలిసి శనివారం తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగాఆయన కళాశాల సిబ్బంది అందించినడేటావిద్యార్థులసంఖ్య అధ్యాప కుల వివరాలు మౌలిక సదుపాయాలను క్షు ణ్ణంగా పరిశీలించారు తరగతి గదులు ప్రయోగశాల గ్రంథాలయం క్రీడా సౌకర్యాలను పరి శీలించి తన సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలకు ఎ లాంటి అవసరాలు ఉన్న తనకు సంప్రదించాలనిపైఅధికారులతో మాట్లాడి తగిన ఏ ర్పాటు చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసాచారి జూనియర్ అసిస్టెంట్ బుదయ్య రికారు ్డఅసిస్టెంట్ శ్రీనివాస్ సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సి పల్ నాగేశ్వరరావుతదితరులుపాల్గొన్నారు.

## శరీరంలో శక్తి స్థాయిలను పెంచే యోగాసనాలు ఇవి.. రోజూ అభ్యసిస్తే ఎంతో మేలు జరుగుతుంది..



నేటి వేగవంతమైన జీవనశైలిలో శక్తి స్థాయిలు (ఎనర్జీ), స్థైర్యం (స్టామినా) నిలుపుకోవడం ఎంతో అవసరం. ఇందుకోసం పలు రకాల ఆహారాలు, శారీరక కా ర్య క లా పా లు ఉపయోగపడతాయని తెలిసిందే. అయితే ఇవి మాత్రమే కాకుండా యోగా ఆసనాలను క్రమం తప్పకుండా అభ్యసించడం ద్వారా కూడా శక్తి, స్థైర్యాన్ని పెంచుకోవచ్చు. యోగా శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచి, కండరాలకు ఆక్సిజన్ సరఫరాను పెంచి, నాడీ వ్యవస్థను సమతుల్యం చేస్తుంది. దీంతో అలసటను మూలంగా తగ్గించడంలో సహాయపడుతుంది. తక్షణ ఫలితాలకంటే యోగా ఆసనాలు శరీరానికి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. ఇవి శక్తి, సహనాన్ని పెంచడమే కాకుండా మానసిక కేంద్రీకరణను మెరుగుపరచి, ఒత్తిడిని తగ్గిస్తాయి. కనుక శక్తి, స్థైర్యాన్ని పెంచేందుకు ఉపయోగపడే కొన్ని ముఖ్యమైన యోగా ఆసనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### తాడాసనం..

మౌంటెన్ పోజ్ (తాడాసనం) శక్తిని పెంచే ప్రాథమిక ఆసనం. కాళ్లు భుజాలను వెడల్పుగా ఉంచి నిటారుగా నిలబడాలి. భుజాలను వెనక్కి తిప్పి, చేతులను సడలించి పక్కకు ఉంచాలి. తలను స్వల్పంగా లోపలికి వంచి, శరీరాన్ని పైకి లాగుతున్నట్లుగా భావించాలి. లోతుగా శ్వాస తీసుకుంటూ వెన్నెముకను పొడవుగా ఉంచాలి. ఈ ఆసనం శరీరాన్ని స్థిరంగా ఉంచి అలసట వల్ల వచ్చిన చెడు భంగిమను సరిచేస్తుంది. కాళ్లు, మడమలను బలపరుస్తూ, శ్వాసను సక్రమంగా ఉంచుతుంది. రెండవది డౌన్వర్డ్ ఫేసింగ్ డాగ్ (అధోముఖ శ్వానాసనం). నాలుగు కాళ్లపై నిలబడి, తరువాత నడుమును పైకి ఎత్తి వి ఆకారంలో శరీరాన్ని ఉంచాలి. చేతులను భుజాల వెడల్పులో ఉంచి వేళ్లను విస్తరించాలి. మడమలను నేల వైపు నెట్టాలి. తలను చేతుల మధ్య సడలించి ఉంచాలి. ఈ ఆసనం శరీరానికి ఉత్సాహాన్ని అందించి మెదడు, గుండెకు రక్తప్రసరణను పెంచుతుంది. ఇది కాళ్లు, వెన్ను, భుజాలకు వ్యాయామం కల్పించి శారీరక స్థైర్యాన్ని పెంచుతుంది.

### వీరభద్రాసనం..

ఇక మూడవది వారియర్ × (వీరభద్రాసనం ×). ఒక కాలు ముందుకు పెట్టి మోకాలి వద్ద వంచి, వెనుక కాలును 45 డిగ్రీల కోణంలో ఉంచాలి. చేతులను పైకి ఎత్తి ఉంచి ముందుకు చూడాలి. ఈ ఆసనం కాళ్లు, నడుము, ఛాతీ భాగాలను బలపరచి శక్తిని పెంచుతుంది. లోతైన వ్యాయామం కనుక కాళ్ల బలం, స్థైర్యం పెరుగుతాయి. ఛాతీ విస్తరించడం వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. అలాగే నాలుగ ఆసనం వారియర్ ×× (వీరభద్రాసనం ××). వారియర్ × నుంచి కాళ్లను మరింత విస్తరించి, చేతులను భూమికి సమాంతరంగా చాపాలి. ముందున్న చేతి వైపు చూడాలి. ఈ ఆసనం కాళ్లలో వేడి సృష్టించి, దిగువ శరీర స్థైర్యాన్ని పెంచుతుంది. నడుము సౌలభ్యాన్ని పెంచి, ఒత్తిడిని తగ్గిస్తుంది. ఐదవది చైర్ పోజ్ (ఉత్కటాసనం). కాళ్లు దగ్గరగా ఉంచి, కనిపించని కుర్చీలో కూర్చున్నట్లు మోకాళ్లను వంచాలి. చేతులను పైకి ఎత్తి ఉంచాలి. ఈ ఆసనం తొడలు, నితంబాలు, కోర్ భాగాన్ని బలపరచి శారీరక స్థైర్యాన్ని పెంచుతుంది. ఇది శ్వాస వ్యవస్థను మెరుగుపరచి శక్తిని నిలుపుతుంది.

### ఆంజనేయాసనం..

అదే విధంగా ఆరవ ఆసనం క్రెసెంట్ లంజ్ (అంజనేయాసనం). ఒక కాలు ముందుకు పెట్టి, వెనుక మోకాలును నేలపై ఉంచాలి. చేతులను పైకి ఎత్తి ఛాతీని విస్తరించాలి. ఈ ఆసనం ఎక్కువసేపు కూర్చోవడం వల్ల గట్టిపడిన కండరాలను సడలించి శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది శ్వాసను లోతుగా తీసుకునేలా చేసి, అలసటను తగ్గిస్తుంది. చివరగా ఏడవ ఆసనం బ్రిడ్జ్ పోజ్ (సేతుబంధాసనం). వెనుకకు పడుకుని మోకాళ్లను వంచి, కాళ్లను నేలపై ఉంచి నడుమును పైకి ఎత్తాలి. ఈ ఆసనం నితంబాలు, వెన్ను, కాళ్లను బలపరచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది మెటాబాలిజాన్ని పెంచి నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతుంది. ఈ విధంగా యోగా ఆసనాలను క్రమం తప్పకుండా అభ్యసించడం ద్వారా శరీరానికి కావలసిన శక్తి, స్థైర్యం సహజంగా పెరుగుతాయి. ఇవి శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా ఉత్సాహాన్ని అందిస్తాయని యోగా నిపుణులు తెలియజేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు తగిన ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా కలెక్టర్: ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 4/అక్షరం న్యూస్: వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల కుతీసుకునివచ్చేరైతులకుఎలాంటి ఇబ్బం దులుతలెత్తకుండాతగినఏర్పాట్లు చేయాల ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధి త అధికారులను ఆదేశించారుశనివారం ఎ ల్లారెడ్డి మండల కేంద్రంలోని ఆజామాబాద్ అన్నసాగర్ గ్రామాలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కో తలు ప్రారంభం అవుతున్న దృశ్య కొనుగో లు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడుతూకాన్నినిర్వహించిట్యాబ్ ఎంట్రీలను నిర్దిష్ట సమయానికి నమోదు చే యాలని సూచించారు రైతులకు కావలసిన టార్పాలైన్లు వేసవిదృశ్యతాగునీటిసౌకర్యం తోపాటు మౌలిక సదుపాయాలను సక్రమం గా నిర్వహించాలని ఆదేశించారు స్వయం సహాయక సంఘాల మహిళలతో పరస్ప రంగా చర్చించి వరికొనుగోలు ప్రక్రియ సజా వుగాసాగేలాసలహాలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ప్రభాకర్ తహసి ల్దార్ ప్రేమ్ కుమార్ ఎంపీడీవో ప్రకాష్ డిసి ఎస్ ఓ డిసిఓ డిఎంసిఎస్ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సిపిఐకు ప్రజల ఆదరణ



జనగామ జిల్లా / రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 04 :

పేద మధ్య తరగతి కర్షక కార్మికుల పక్షాన పోరాడే సిపిఐ పార్టీకి ప్రజల నుండి అనుహ్యారీతిలో ఆదరణ లభిస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. సిపిఐ పార్టీ రఘునాథపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ పోరాటాల నిధి కొరకు వాణిజ్య సముదా యాలకు వెళ్లి కలవడం జరిగింది. ప్రజలలో సిపిఐ పార్టీ పట్ల మంచి స్పందన లభిస్తుండడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పట్ల ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తుందని అయన అన్నారు. సిపిఐ పార్టీని ఆదరించి విరాళం అందించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు జెనిగల అంజయ్య,గుండ్ల మురళి, కంబాల వెంకన్న,గొంగళ్ళ వెంకటయ్య,సురుగు రమేష్, నాగేష్, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ప్రమాదంలో యువ సింగరేణి ఉద్యోగి మృతి

- **విషాదంలోనూ నేత్రదానం**
- **ఇద్దరికీ చూపునిచ్చే మహోన్నత నిర్ణయం**




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. యువ సింగరేణి ఉద్యోగి ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. అయితే ఆ దుఃఖంలోనూ మృతుని కుటుంబం తీసుకున్న నేత్రదానం నిర్ణయం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన ఏల్పుల శ్రీధర్ అనే సింగరేణి యువ ఉద్యోగి, తన స్నేహితులతో కలిసి ఓ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఉన్నారు. శుక్రవారం అర్ధరాత్రి రాజేష్ టాకీస్ వైపు నుంచి గోదావరిఖని మున్సిపాలిటీ కార్యాలయం దిశగా కారులో వెళ్తుండగా, వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో శ్రీధర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మిగతా ముగ్గురు స్నేహితులు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. ఇదిలా ఉండగా, క్రిధర్ మృతితో శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు గొప్ప మనసు చాటుకున్నారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు సూచనతోపాటు గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్ అవగాహన కల్పించడంతో, మృతుని నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. దీంతో జీజీహెచ్ ఆసుపత్రి మార్చురీలో శ్రీధర్ కార్నియాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాద్కు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరికీ చూపు లభించే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యుల మానవత్వాన్ని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !





హైదరాబాద్,ఏప్రిల్4 రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ...ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రమాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి సృాద్యం కాగలదు.

# సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

- **ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది**
- **తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం**



చెన్నై,ఏప్రిల్4 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఎడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు.

÷-రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

## ప్రజల దృష్టి మరల్చేందుకు దాడులు

**మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్4 అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

## గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం

**స్తంభాన్ని ఢీకొన్న కారు: ఒకరు మృతి**

పెద్దపల్లి,ఏప్రిల్4 :గోదావరిఖనిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సింగరేణి కార్మికులు ప్రయాణిస్తున్న ఓ కారు అతివేగంతో వచ్చి రాజేశ్ థియేటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. దీంతో కారులోనే వారంతా ఇరుక్కుపోయారు. ఇది గమనించిన స్థానికులు.. కారులోని వారిని బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌ల్లో ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

## ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

- **సంక్షోభంతో హోటల్ పరిశ్రమ కుదేలు**




- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు**

పల్నాడు,ఏప్రిల్4 దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్4 సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ.50 లక్షల విలువైన గంజాయితోపాటు, రూ.72,500 నగదును రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విక్రయానికి యత్నించిన నలుగురిని అరెస్టు చేశారు. తుని నుంచి రైలులో హైదరాబాద్, ముంబయికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

- **కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**
- **బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు**

వరంగల్,ఏప్రిల్4 తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు- 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

## బావిలోకి దూసుకెళ్లిన కారు


- **ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**

ముంబై,ఏప్రిల్4మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి.

# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

**క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు**




'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## దురంధర్ -2 నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్




బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డే పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ పాట యూట్యూబ్‌లో తాజాగా టాప్ 2 ట్రెండింగ్‌లో ఉంది.

# రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే





**ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్**

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్‌ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

# 10న విడుదలవుతున్న డెకాయిట్

**ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం**




అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.



## రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

**ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు**

ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.

# గుజరాత్‌పై రాజస్థాన్ రాయల్స్ ఉత్కంఠ విజయం..

## జురెల్, బిష్ణోయ్ విజృంభణ




అహ్మదాబాద్: ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య పోరు అభిమానులకు పసందైన విందు అందించింది. ఆఖరి బంతి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో గుజరాత్‌పై రాజస్థాన్‌దే పైచేయి అయ్యింది. రాయల్స్ నిర్దేశించిన 211 పరుగుల లక్ష్యఛేదన కోసం ఆఖరి ఓవర్‌లో విజయానికి 11 పరుగులు అవసరమైన దశలో గుజరాత్ నాలుగు పరుగులు చేసి వికెట్ కోల్పోయి ఓటమి వైపు నిలిచింది.

తుషార్ దేశ్‌పాండే సమయోచిత బౌలింగ్‌తో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఛేదనలో ఓపెనర్ సాయి సుదర్శన్(44 బంతుల్లో 73, 9ఫోర్లు, 3సిక్స్‌లు) బాధ్యాతాయుత అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, సహచరుల నుంచి సహకారం కరువైంది. బట్లర్(26), కెప్టెన్ రషీద్‌ఖాన్(24), రబాడ(23 నాటౌట్) పోరాడినా ఆఖరి మెట్టుపై గుజరాత్ బోల్తా కొట్టింది.

భారీ లక్ష్యఛేదనలో గుజరాత్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. గిల్ గైర్హాజరీలో అరంగేట్రం ప్లేయర్ కుమార్ కుశాగ్ర(18)తో కలిసి సుదర్శన్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. రాయల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ సుదర్శన్ 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో విజృంభించాడు. అయితే మిడిలార్డర్‌లో ఫిలిప్స్(3), సుందర్(4), తెవాటియా(12), షారుఖ్‌ఖాన్(11) స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేకపోయారు. ఇంప్యాక్ట్ ప్లేయర్ రవి బిష్ణోయ్(4/41) నాలుగు కీలక వికెట్లు తీసి గుజరాత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. అంతకుముందు ధృవ్ జురెల్(42 బంతుల్లో 75, 5ఫోర్లు, 5సిక్స్‌లు), జైస్వాల్(55) అర్ధసెంచరీలతో రాజస్థాన్ 20 ఓవర్లలో 210/6 స్కోరు చేసింది. జురెల్ తన ట్రేడ్‌మార్క్ షాట్లతో అలరిస్తూ జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాడు. రబాడ(2/42) ఆకట్టుకున్నాడు.

# స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్




పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది. కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆస్ట్రేలియాలో జరిగే వైద్య పరీక్షల్లో కమిన్స్ ఫిట్‌గా ఉన్నట్లు తేలితేనే ఆయన తిరిగి భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ 17 నాటికి ఆయన మళ్ళీ జట్టుతో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ స్కాన్ నివేదికలు ప్రతికూలంగా వస్తే, ఈ సీజన్ మొత్తానికి ఆయన దూరం కావచ్చు. కమిన్స్ లేని పక్షంలో జట్టులో విదేశీ ఆటగాళ్లుగా ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ మలింగ వంటి వారు కీలకం కానున్నాడు. పాట్ కమిన్స్ కేవలం అద్భుతమైన బౌలర్ మాత్రమే కాదు, చతురత కలిగిన నాయకుడు కూడా. గత సీజన్‌లో జట్టును ముందుండి నడిపించిన ఆయన అనుభవం ఇప్పుడు సన్‌రైజర్స్‌కు ఎంతో అవసరం. అయితే ఇషాన్ కిషన్ నాయకత్వంలో యువ ఆటగాళ్లు రాణిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. రేపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లక్నోతో జరిగే మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని పట్టుదలగా ఉంది.

# ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుంది

## ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్దనే




ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు విజేతగా నిలవగా.. కేకేఆర్ మూడు టైటిల్స్ అందుకుంది. రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), డెక్కన్ ఛార్జర్స్, గుజరాత్ టైటాన్స్ ఒక్కో టైటిల్ గెలిచాయి.

# చెన్నైపై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ ఫైర్

2026 ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా రెండు మ్యాచ్?ల్లో ఓడిపోవడాన్ని ఆ ఫ్రాంచైజీ అభిమానులు జీర్ణించుకోలేకపో తున్నారు. తాజాగా పంజాబ్?తో మ్యాచ్ అనంతరం స్టేడియం బయటే జట్టు ఆట తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా వేలంలో భారీ ధర దక్కించుకున్న కార్తిక్ శర్మ రెండు మ్యాచ్?ల్లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. దీనిపై తాజాగా చెన్నై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ స్పందించాడు. కార్తిక్ శర్మతోపాటు ప్రశాంత్ వీర్?ను అధిక ధరకు కొనుగోలు చేశారని అన్నాడు. అలాగే మ్యాచ్?ల విషయంలో సీఎస్కే అనుసరిస్తున్న స్ట్రాటజీలపైన మండిపడ్డాడు. అసలు ఇలాంటి ఐడియాలు ఎవరిస్తున్నారో అంటూ ఫైర్ అయ్యాడు. ముఖ్యంగా కార్తిక్, ప్రశాంత్ వీర్?పై పెట్టిన భారీ పెట్టుబడి గురించి ప్రస్తావించాడు. ఈ మేరకు పంజాబ్?తో మ్యాచ్? అనంతరం తన యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడుతూ యువ ఆటగాళ్ల ఎంపికపై సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. 'అసలు కార్తిక్, ప్రశాంత్?ను తీసుకోవాలని చెన్నైకి ఎవరు సలహా ఇచ్చారో తెలియదు. వాళ్లు పరుగులు సాధిస్తే నేను కచ్చితంగా ఆశ్చర్యపోతాను. ఒకవేళ వాళ్లిద్దరూ రన్స్ చేసినా అవి అదృష్టం కొద్దీ వచ్చినవే అనుకుంటా. ఈ ఇద్దరూ మంచి ఆటతీరుతో, నాణ్యమైన షాట్లు ఆడాతారని నాకైతే నమ్మకం లేదు. నా లెక్క ప్రకారం ఈ ఇద్దరికీ భారీ ధర పెట్టారు. ఇద్దరిపై చెరో రూ.14 కోట్లు వెచ్చించడం సీఎస్కే చేసిన పెద్ద తప్పు. ఒకవేళ ఈ సీజన్?లో వాళ్లు అద్భుతంగా ఆడితే అందరూ సెలబ్రేట్ చేసుకునే వాళ్లే. 'కానీ ఫెయిల్ అయితే మాత్రం వాళ్లను కొనుగోలు చేయడం అనేది అత్యంత భారీ తప్పిదం అని భావిస్తారు. వీళ్ల విషయంలో ఇప్పుడు అదే జరుగుతోంది. అర్షదీప్ సింగ్, బార్ట్‌లెట్ బౌలింగ్ చేస్తున్నప్పుడు, వాళ్లకు ఏమాత్రం తోచడం లేదు. ప్రశాంత్ తన బ్యాట్ పైకి ఎత్తేలోపే బంతి అతని పక్కనుంచి దూసుకుపోయింది. నిజం చెప్పాలంటే, వాళ్లు తమ జీవితంలో ఇలాంటి బౌలింగ్‌ను ఎప్పుడూ ఎదుర్కోలేదు' అని బద్రినాథ్ అన్నాడు.

# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్?నా?

## నాగ్స్‌ను రివర్స్‌లో ప్రశ్నించిన విరాట్




ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్?ను కూడా మ్యాచ్?లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్?లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్? నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్ఇండియాకు మ్యాచ్?లు లేని సమయంలో లండన్?కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్?లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ ఆయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్? చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్?సైడర్? షో లో విరాట్?ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు?' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్? అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్? కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్?నా?' అని రివర్స్?లో నాగ్స్?ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఫన్నీ కామెంట్లు వస్తున్నాయి. ఫ్యామిలీతో లండన్?లోనే ఉంటున్న కారణంగా ఐపీఎల్?లోనూ ఆర్సీబీ మ్యాచ్?ల మధ్య ఎక్కువగా గ్యాప్ వస్తే తనను అక్కడికే పంపించాలని ఫ్రాంచైజీని విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్? ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ ఫేక్ అని విరాట్ కొట్టిపారేశాడు. అలాంటిదేమీ లేదని అన్నాడు. మిస్టర్ నాగ్ బెంగళురుకు చెందిన? ఒక కమెడియన్. అతని అసలు పేరు? డానిష్ సెయిట్ అలియాస్? డానీ. ఎదుటివారిని నొప్పించకుండా నవ్వించడం నాగ్స్? స్పెషాలిటీ. అతడు కొన్నేళ్లుగా ఐపీఎల్?లో అర్సీబీకో ట్రావెల్ చేస్తున్నాడు. ప్రతీ సీజన్?లో ఆర్సీబీ ప్లేయర్లతో ముఖ్యంగా విరాట్? కోహ్లీతో ఇలాంటి ఫన్నీ చిట్ చాట్ నిర్వహిస్తుంటాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609